క్లుప్తంగా

జెడ్పీహెచ్ఎస్‌కు రూ. లక్ష విరాళం



ఎంఈఓకు బాండ్ అందజేస్తున్న డాక్టర్ ఆంజనేయులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ఆంజనేయులు తన భార్య వేదం అరుణ జ్ఞాపకార్థం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.లక్ష విరాళంగా అందజేశారు. సోమవారం ఆయన ఆ పాఠశాల పేరు మీద బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ చేసిన బాండ్‌ను ఎంఈఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.కృష్ణయ్య, ఎ.సీతారాం, జానునాయక్, సైదానాయక్, నరసింహ, శ్రీనివాస్, ప్రభావతి, కవిత, నాగమణి, శ్రీధర్ రెడ్డి, నాగేందర్ తదితరులున్నారు.

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్య వైశ్య సంఘం నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : మండల ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం మండల అధ్యక్షుడు విడియా రామయ్య మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వీరమల్ల పరమేష, విడియాల భిక్షమయ్య, సముద్రాల శేఖర్, విడియాల వెంకటేశ్వర్లు, మిర్యాల సత్యం, పాండు, సురేందర్, ధనయ్య, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే గడువును పొడిగించాలి

మిర్యాలగూడ అర్బన్ : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పొడిగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్కువ గడువు ఇవ్వడం వలన చాలామంది లబ్ధిదారులు సర్వే చేసుకోలేకపోయారన్నారు. సర్వే గడువును పొడిగించి లబ్ధిదారులకు మరో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు కందుకూరి రమేష్, ముడావత్ రవినాయక్, సీతారాములు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలి

చింతపల్లి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఇంటర్ విద్య జేఎస్ఎల్ భీంసింగ్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధ్యాపకులతో సమావేశమై మాట్లాడారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధన్‌రాజు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

హాలియా : అనుముల, తిరుమలగిరి(సాగర్) మండలాల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం హాలియా పట్టణంలోని విశ్రాంత అతిథి గృహంలో జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా గుండెబోయిన నాగరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సంజీవరెడ్డి, కోశాధికారిగా ఎడవెల్లి గురవయ్యతో పాటు మరికొంత మందిని కార్యకర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు చవ్వా వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నడ్డి మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు, మండల ఫొటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

మిర్యాలగూడ టౌన్ : ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమడుతుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తలుపూరి కీర్తి ఆరోపించారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో ఏబీవీపీ మహిళా పట్టణ కన్వీనర్ సిరి, అధ్యక్షురాలు మాలోతు మల్లీశ్వరీ, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు కూరపాటి నాగేందర్‌రాజు ఉన్నారు.

చింతపల్లి : విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చలగాటమాడుతుందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల కన్వీనర్ సన్నాయిల మహేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఉమామహేష్, శ్రీకాంత్, శివ, వంశీ, నసీర్,మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల వెంట చెత్త కుప్పలు

- మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం
- ఎప్పటికప్పుడు తొలగించని సిబ్బంది
- అక్కడే చెత్తకు నిప్పు పెడుతున్న వైనం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు


మున్సిపాలిటీలో చెత్తకుప్పలకు నిప్పు పెట్టిన దృశ్యం


సబ్ జైలు రోడ్డులో పేరుకుపోయిన చెత్తకుప్పలు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య అస్తవ్యస్తంగా తయారైంది. రోడుఊడ్పై ఊడ్చే చెత్తతో పాటు రహదారుల వెంట వేస్తున్న చెత్తకుప్పలను ఎప్పటికప్పుడు తొలగించడం లేదు. దీంతో చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. మున్సిపల్ అధికార యంత్రాంగ పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో ఇష్టం వచ్చినప్పుడు మాత్రమే తీస్తున్నారు. అంతేగాక పలుచోట్ల అక్కడే చెత్తకు నిప్పు పెడుతున్నారు. దీంతో అక్కడ వెలువడుతున్న పొగతో అటు నుంచి వెళ్లే ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తుంది.

యార్డుకు తరలించకపోవడంతో..

మున్సిపాలిటీలో మొత్తం వార్డు 48 ఉండగా పలు వార్డుల్లో పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను డంపింగ్ యార్డుకు సక్రమంగా తరలిచండం లేదు.దీంతో రోడ్ల వెంట చెత్త కుప్పలు తయారవుతున్నాయి. అంతేగాక ప్రజలు వాటి వద్ద చెత్తను తీసుకొచ్చి వేస్తుండడంతో రోడ్డుకు ఇరువైపులా డంపింగ్ యార్డుల దర్శనిమిస్తున్నాయి. మిర్యాలగూడ పట్టణంలోని సబ్ జైలు రోడ్డులోని ప్రభుత్వ పెట్రోల్ బంక్ సమీపంలో చెత్త కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చే చెత్తా,చెదారాన్ని అక్కడే వదిలివేయడంతో పెద్దపెద్ద కుప్పలుగా మారాయి. దీంతో పరిసరాల్లో దోమల బెడద విపరీతంగా పెరిగింది. దీంతో దుర్గంధం వెదజల్లడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపర్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అవగాహన కల్పించాలి



రోడ్డు పక్కన, డ్రైనేజీల్లో చెత్త వేయకుండా మున్సిపల్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి. చెత్తకు అక్కడే నిప్పు పెట్టకుండా పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలి. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలి.

– నవీన్, మిర్యాలగూడ

మా దృష్టికి రాలేదు



మున్సిపాలిటీలోని ఎక్కడైనా చెత్తను దహనం చేయడం మా దృష్టికి రాలేదు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులపై చర్యలను తీసుకుంటాం. ఇప్పటికే చెత్త సేకరణ ఆటోలు నిత్యం చెత్తను సేకరిస్తున్నాయి. అలాంటి ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. నేను పారిశుద్ధ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- డీఎస్పీ కె. రాజశేఖర్‌రాజు


డీఎస్పీకి స్వాగతం పలుకుతున్న వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది

మిర్యాలగూడ అర్బన్ : పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కె. రాజశేఖర్‌రాజు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన పోలీస్ కిట్లు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో పోలీస్ సిబ్బంది చురుకైన పాత్ర పోషించాలన్నారు. బాధితులతో మర్యాదగా, నేరాల పరిశోధనలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. నూనత సంవత్సర వేడుకల్లో డీజేలకు అనుమతి లేదని, మహిళలపై అసభ్యకరంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం 31వ తేది రాత్రి 10గంటల నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, బహిరంగ ప్రదేశాల్లో కేక్ కట్ చేయొద్దని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించేలా చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్ణీత గడువులోపు వైన్స్‌లు, బార్‌అండ్ రెస్టారెంట్లు దాబాలు, ఇతర దుకాణాలు మూసివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూ టౌన్ సీఐలు కరుణాకర్, నాగార్జున, ఎస్ఐ లు శ్రీనివాస్, సైదిరెడ్డి, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం


మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చైర్మన్, సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : దివంగతం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. సోమవారం సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వం వారం రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించడంతో పాటు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూడా శాసన సభ సమావేశానికి వెళ్లడంతో ఈ మున్సిపల్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. వాయిదా అనంతరం బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ మాట్లాడుతూ ఏజెండాలోని అంశాలపై చర్చించి ఆమోదించాలని కోరారు. ఇదే చివరి సమావేశం అయినందున మళ్లీ చర్చించే అవకాశం లేదని, ప్ర సారి కౌన్సిల్ సమావేశం అంటూ వాయిదాలు వేయడం వలన ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనం ఇస్తున్నాయన్నారు. దీనికి కాంగ్రెస్ కౌన్సిలర్లు నాలుగేళ్లు మీరుఅధికారంలో ఉండి ఏం చేశారని అనండంతో సమావేశం నుంచి బీఆర్ఎస్ కౌన్సిలర్లు వెళ్లిపోయారు. అలాగే కాంగ్రెస్ కౌన్సిలర్లు(ఎమ్మెల్యే వర్గం కూడా వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మున్సిపల్ డీఈ వెంకన్న, టీపీఓ సోమయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, టీపీఎస్ అంజయ్య, టీఎంసీ బక్కయ్యలతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ గ్రామ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు త్రిపురారం ఎంఈఓ రవినాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 45 ఏళ్ల లోపు స్థానిక మండల మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి04, 2025 లోగా మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రం (ఎమ్మార్సీ)లో అర్హులైనవారు దరఖాస్తులు అందించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

రాత్రి కాపలాదారు, స్వీపర్ పోస్టులకు

నిడమనూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో రాత్రి కాపలదారు -1 (మహిళ), స్వీపర్-1 (మహిళ) పోస్టులకు తగిన అర్హత కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని నిడమనూరు ఎంఈఓ లావూరి వెంకన్న నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి కాపాలదారు 10వ తరగతి పాసై 18 నుంచి 45 ఏళ్లలోపు స్థానిక మండల మహిళ అయ్యి ఉండాలన్నారు. స్వీపర్ పోస్టుకు 7వ తరగతి పాస్ అయ్యి ఉండి 18 నుంచి 45 ఏళ్లలోపు స్థానిక మండల మహిళ అయ్యి ఉండాలన్నారు. జనవరి04, 2025 లోపు దరఖాస్తులను మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి


మిర్యాలగూడ అర్బన్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ముడావత్ రవినాయక్, నాయకులు పరశురాములు, మంగారెడ్డి, అయ్యుబ్, మల్లు గౌతంరెడ్డి, గోవర్ధనా, అరుణ, ఊర్మిల, బావండ్ల పాండు, కందుకూరి రమేష్, మల్లయ్య, దేవయ్య, వెంకట్‌రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఎం నాయకులు నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటన బాధాకరమన్నారు. పాఠశాల హెచ్ఎంను అవమానించిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజిలి లింగయ్య, నల్ల శ్రీను, బుడిగ వెంకటేష్, జ్యోతి, నరసింహ, నాగభూషణం, బోడ్యానాయక్, కన్వర్‌సింగ్, ముత్తయ్య, ఇద్దయ్య, శంకర్, గణేష్, పాల్గొన్నారు.

జోష్ శృతిమించితే చర్యలు తప్పవు

నాగార్జునసాగర్ : నూతన సంవత్సర వేడుకలు శృతిమించితే కఠిన చర్యలు తీసుకుంటామని సాగర్ సీఐ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, బంధుమిత్రుల సమక్షంలో వేడుకలు జరుపుకోవాలని, రోడ్లమీదరకు రావొద్దన్నారు. పిలలకు కార్లు, ద్విచక్రవామనాలు ఇస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, త్రిబుల్ రైడింగ్ చేసినా వాహనాలు సీజ్ చేసి కేసులు పెట్టి జైలుపుకు పంపుతామని హెచ్చరించారు. రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే అనుమతిలేని హోటల్స్‌లో వినియోగదారులకు మద్యం సరఫరా చేసినా నేరమవుతుందని తెలిపారు. సౌండ్‌బాక్స్‌లు పెట్టి పాటలు వినడం, నృత్యాలు చేయడం లాంటి వాటికి అనుమతులు లేవని తెలిపారు.

నిబంధనల ప్రకారం వేడుకలు జరుపుకోవాలి

త్రిపురారం : గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను నిబంధనల ప్రకారం జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ వీర శేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31 రాత్రి గ్రామాల్లో విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తామని, రాత్రి పది గంటలు నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. ఎలాంటి డీజేల అనుమతి లేదని విపరీతమైన బాణాసంచా కాల్చకుండా ఇతరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వేడుకలు చేసుకోవాలని తెలిపారు. రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్ చేయొద్దని, పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు చట్టా ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మద్యంషాపులు ప్రభుత్వం కల్పించిన సమయాపాలన పాటించాలని కోరారు.

ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలి


అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

త్రిపురారం : సర్పంచ్ ఎన్నికలకు మండలంలోని మాటూర్ గ్రామ పంచాయతీకి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని కోరుతూ సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా పంచాయతీ అధికారులకు ఎంపీడీఓ విజయ కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. మాటూర్ గ్రామంలో ఎస్టీ జనాభా తరువాత అత్యధికంగా ఎస్సీ జనాభా ఉందన్నారు. అయినప్పటికీ 1995 నుంచి ఇప్పటి వరకు 30ఏళ్లుగా గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయడానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించలేదన్నారు. అధికారులు గ్రామంలో జనాభా ప్రతిపాదికన విచారణ జరిపి త్వరలో నిర్వహించే సర్పంచ్ ఎన్నికలకు మాటూర్ పంచాయతీకి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలకొండ శ్రీనివాస్, మడుపు అభిరాం, కలకొండ శివశంకర్, మల్లయ్య, మడుపు నాగయ్య, పెద్ద ఏల్లయ్య, మడ్డె ఏసు, వడ్డే నాగయ్య, ఇస్రాం, సాయి కృష్ణ, ఇస్రాం, ఉదయ్ కిరణ్, గన్నెపాల లక్ష్మయ్య, మడిశల చింటు, మడుపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు


మిర్యాలగూడ : ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు


హాలియా : ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ అన్నారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై ప్రశిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నాగరాజు, అజయ్, జగన్, రవీందర్, విష్ణు, వాసు, చరణ్, రాజేష్, అంజలి, లల్లి, కావేరి, చందన, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో సోమవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆ సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్, వెంకటేష్‌లు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. అంతకుముందు ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇద్ది రాములు, కొర్ర దినేష్, రమావ్ శరత్, రోహిత్, పూజ, నందిని సరస్వతి, చరణ్, వెంకటేష్, మహేష్, మల్లేశ్ పాల్గొన్నారు.

హాలియా : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 55వ ఆవిర్భావ వేడుకలను సోమవారం హాలియా పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగదీశ్, కోరే రమేష్ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 55 ఏళ్ల ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా సమస్యలను బాగు చేయాలన్నారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విద్యార్థులే గద్దె దింపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు వర్షిత్, నాగరాజ్, కార్తీక్, సంతోష్, అనిల్, సంపత్, నరేష్. అజయ్ పాల్గొన్నారు.

దేవరకొండ : ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేశ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ ముందుండి పోరాటాలు నిర్వహిస్తునట్లు గుర్తు చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుండి ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఎస్ఎఫ్ఐకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇద్ది రాములు, రోహన్, దినేష్, శరత్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదానాయక్, నాయకులు అనిల్, బురాన్, దత్తు, కళ్యాణ్, కావ్య, పుష్ప, స్పందన, కవిత తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలను సోమవారం మోడల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్, డీవైఎఫ్ఐ నాయకులు పతాని శ్రీనులు జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బురాన్, సోహెల్, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు


దేవరకొండ : మాట్లాడుతున్న వెంకటేష్


మిర్యాలగూడ అర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

బస్సుల సంఖ్యను పెంచాలని వినతి


ఆర్టీసీ డిపో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయికి వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా నేతలు

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల్లో ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ సోమవారం మిర్యాలగూడ డిపో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ భారతీ బాయికి ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్టీసీ బస్సుల పెంపు కోసం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నేతలు మాట్లాడుతూ అనేక గ్రామాలకు బస్సులు వెళ్లకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి ఉంటుందన్నారు. తక్షణమే బస్సుల సంఖ్యను పెంచి ఇబ్బందులు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని , జిల్లా కమిటీ సభ్యురాలు ఎం.అరుణ, ఊర్మిళ, ఓగోటి పులమ్మ, ధరావత్ మంగ, పల్లవి పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఐదుగురి అరెస్ట్

నాగార్జునసాగర్: వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. ఆదివారం నాగార్జునసాగర్ సీఐ భీసన్న, పెద్దవూర, విజయపురిటౌన్ ఎస్ఐలు వీరబాబు, సంపత్‌గౌడ్ విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం నాయనివానికుంట గ్రామానికి చెందిన మేకల పవన్ ఈ నెల 24వ తేదీన తిరుమలగిరి(సాగర్) మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన భార్యాభర్తల పంచాయితీ విషయమై మాట్లాడటానికి హాలియాకు వెళ్లాడు. అదే పంచాయితీలో మాట్లాడనికి అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మేకల సతీష్, అతడి స్నేహితులు రామకృష్ణ అలియాస్ కృష్ణ, మోతమర్రి అలియాస్ మద్దెల కోటేష్, కనకరాజు బ్రహ్మయ్య, దుగ్గాల మహేందర్ అలియాస్ కోటేష్ కూడా వచ్చారు. వీరంతా కలిసి హాలియా పోలీస్ స్టేషన్ సమీపంలో పంచాయితీ గురించి మాట్లాడుతుండగా.. మేకల పవన్‌కు, మేకల సతీష్ మధ్య అభిప్రాయ బేధాలతో చిన్న గొడవ జరిగింది. పంచాయితీ ముగిసిన అనంతరం పవన్ ఇంటికి వెళ్లాడు. ఈ గొడవను మనుసులో పెట్టుకున్న మేకల సతీష్, అతడి స్నేహితులు కలిసి పవన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని అనుకున్నారు. అదే రోజు సాయంత్రం వారు పెద్దవూర సమీపంలోని ముసలమ్మచెట్టు గ్రామం వద్దకు కారులో కర్రలు, బీరు సీసాలతో వచ్చి పవన్‌కు ఫోన్ చేశారు. పవన్‌ను రెచ్చగొట్టి ముసలమ్మచెట్టు గ్రామం వద్దకు వచ్చేలా చేశారు. పవన్ అక్కడికి చేరుకోగానే కర్రలు, బీరు సీసాలతో విచక్షణారహితంగా అతడిపై దాడి చేశారు. దీంతో పవన్ తలకు, చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గమనించి వారిని విడిపించే ప్రయత్నం చేస్తుండగా.. సమాచారం అందుకున్న పెద్దవూర ఎస్ఐ వీరబాబు అక్కడకు చేరుకోగా సతీష్, అతడి స్నేహితులు కారులో పారిపోయారు. పవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు. ఆదివారం మేకల సతీష్, అతడి నలుగురు స్నేహితులు ఆంధ్రప్రదేశ్ వైపు పారిపోతుండగా నాగార్జునసాగర్ సమీపంలోని సమ్మక్క, సారక్క ఆలయం వద్ద పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి నుంచి కారు, సెల్‌ఫోన్, కర్రను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ భీసన్న తెలిపారు.

మన్మోహన్ సింగ్‌కు నివాళి

త్రిపురారం : మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు సోమవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధానిగా మన్మోహన్ దేశానికి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జనవరిలో 'తెలంగాణ గోల్డ్ కప్' క్రికెట్ టోర్నీ



సమావేశంలో మాట్లాడుతున్న కావలి వెంకన్న

మిర్యాలగూడ : 'రూరల్ క్రికెట్ ఆన్ గ్లోబల్ వికెట్' అనే నినాదంతో 'తెలంగాణ గోల్డ్ కప్-2025' క్రికెట్ టోర్నీని జనవరి నెలలో నిర్వహించనున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ కోఆర్డినేటర్ కావలి వెంకన్న తెలిపారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తోపాటు 32 జిల్లాల్లో తెలంగాణ గోల్డ్ కప్ పేరుతో క్రికెట్ సంబరాలు లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. విజేత జట్టుకు రూ.50వేల నగదు బహుమతి, ట్రోఫీ, రన్నరప్ జట్టుకు రూ.25వేల నగదు, ట్రోఫీలు అందజేస్తామన్నారు. టోర్నీ నిర్వహణ కమిటీ నిబంధనల మేరకు కొంత ఎంట్రీ ఫీజు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నల్లగొండ జిల్లా క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ : 9573377729, 9989168171 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో నిర్వాహకులు పోతుల నరేందర్, తీపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కోచ్ రాజు, గౌరు రాజీవ్ పాల్గొన్నారు.